# మీ జాబులు - మా జవాబులు

**రమేష్ కలపటపు, డల్లాస్, టెక్సస్.**

నేను సంఘమిత్ర ఆన్‌లైన్ సంచిక పాఠకులలో ఒకడిని. మీరు చాలా మంచి విషయములు ఈ సంచికలో ప్రచురిస్తున్నారు. ఆచారములు-అంతరార్థములు, రామాయణముతో ముడిపడిన సామెతలు, మీకు తెలుసా?, సామెత కథలు, పద'చదరంగం', చరిత్రకెక్కిన చరితార్థులు మొదలైనవి చాలా ఆసక్తిని కలిగిస్తున్నాయి. అక్టోబరు పద'చదరంగం'లో 7 అడ్డం ఆధారము తప్పుగా ఇవ్వబడింది. 7 నిలువు ఆధారము ఇవ్వలేదు. కావున సమాధానములు పంపడము కుదరలేదు. దీనిని వెబ్‌సైట్‌లో సరిచేసే అవకాశమున్నదా?

**సంచికలో మా తప్పును తెలియజేసినందుకు ధన్యవాదములు రమేష్‌గారు. మీ ఈ-మెయిలు చూసిన వెంటనే తప్పు సవరించబడినది. సంఘమిత్ర సంచికపై మీ ఆసక్తిని అభినందిస్తున్నాము. మీవంటి పాఠకుల సౌకర్యార్థం మరికొన్ని క్రొత్త శీర్షికలను, వినోదము మరియు విజ్ఞానమునందించే విధముగా, త్వరలో ప్రవేశపెట్టే ప్రయత్నము చేస్తున్నాము. నిరీక్షించండి! ॥సం॥**

*** *** ***

**అనంత్ కరణం, క్యూపర్టినో, కాలిఫోర్నియా.**

ఈ సారి సంచికలో ఇంతవరకు ఆచారములు-అంతరార్థములు (కర్పూరము), సామెతకథ (గుడిపూడి జంగాలు) చదివాను. చాలా ఆసక్తికరముగా ఉన్నాయి.

**మీ ఆసక్తికి మిమ్ములను అభినందిస్తున్నాము. మీకు ఆ శీర్షికలోని అంశములు నచ్చినందుకు సంతోషము. ॥సం॥**

*** *** ***

సంఘమిత్రలో ప్రచురించబడిన వివిధ శీర్షికలపై పాఠకుల స్పందన అధారముగా, ఏ ఏ శీర్షికలకు ఎంత ఆదరణ లభిస్తున్నదనే విషయమును క్రింద విశదీకరిస్తున్నాము. చాలామంది ఒకటి కన్నా ఎక్కువ అంశములు బాగున్నాయని తెలియజేసారు.

1. సామెతకథలు
2. పదచదరంగం
3. సమస్యల'తో<u>రణం</u>'
4. జనపథం-జనపదం
5. ఆచారములు-అంతరార్థములు
6. బాలమిత్ర